**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 | సంచిక : 129 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: శుక్రవారం 8-5-2026 | పేజీలు : 8 | E-mail:vajrabharathi@gmail.com




## కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..

- స్పందించిన బండి సంజయ్
- బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం
- తమ కార్యకర్తల సహనం పరీక్షించవద్దన్న బండి సంజయ్
- దాడులు, దౌర్జన్యాలు తమ సంస్కృతి కాదన్న బండి సంజయ్

కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి ఘటనపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని, తమ కార్యకర్తలకు కూడా సహనం ఉంటుందని, కానీ ఆ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.





# సంపద సృష్టితోనే సంక్షేమం..

## కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ప్రారంభమైన కలెక్టర్ల 7వ కాన్ఫరెన్స్
- గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందన్న సీఎం
- సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న చంద్రబాబు
- ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించాలని అధికారులకు కీలక ఆదేశం
- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయని వెల్లడి

2లో

## ఏపీలో వాహన రిజిస్ట్రేషన్ ఇక 24 గంటల్లోనే..

- ఆలస్యమైతే ఆటో అప్రూవల్!
- రిజిస్ట్రేషన్ల జాప్యంపై చంద్రబాబు ఆదేశాలతో కొత్త విధానం
- ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 27 వేల రిజిస్ట్రేషన్లు
- త్వరలో ప్రభుత్వ ఆమోదంతో అమల్లోకి రానున్న కొత్త రూల్



2లో

## బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్..

- ఎల్లుండి కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం!
- పశ్చిమ బెంగాల్ శాసనసభను రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి
- ముగిసిన ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ పదవీకాలం

2లో



# విజయ్‌కు మళ్లీ గవర్నర్ మొండిచేయి..

- కలిసి వచ్చే పార్టీల వేటలో బిజీగా మారిన టీవీకే చీఫ్
- డీఎంకే, అన్నాడీఎంకే జట్టుకడితే మూకుమ్మడి
- రాజీనామాలు చేసేందుకు రెడీగా ఉన్న టీవీకే ఎమ్మెల్యేలు !
- అవసరమైతే న్యాయపోరాటానికీ సిద్ధమని వ్యాఖ్య
- నూతన ప్రభుత్వ ఏర్పాటుపై తమిళనాట కొనసాగుతున్న ప్రతిష్టంభన
- రాజ్యసభ స్థానానికి అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామా
- అన్నాడీఎంకేను చీల్చి టీవీకేతో షణ్ముగం కలుస్తారని ఊహాగానాలు

చెన్నై: తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టినట్లు తమ మొదటి ఎన్నికల్లోనే అత్యధిక స్థానాల్లో గెలిచి దాదాపు అధికారతీరాలకు చేరిన టీవీకే గంటలు గడుస్తున్నా ప్రభుత్వ ఏర్పాటు గండాన్ని దాటలేక అవస్థలు పడుతోంది. మ్యాజిక్ ఫిగర్ సాధించాకే తన వద్దకు రావాలని ఓవైపు గవర్నర్ అర్లేకర్ స్పష్టంచేయడం, మరోవైపు పదవీయోగం దక్కకుండా చేసేందుకు ద్రవిడ దిగ్గజ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకే కలిసి పనిచేయనున్నాయనే వార్తల నడుమ టీవీకే చీఫ్ విజయ్ వేగంగా పావులు కదుపుతున్నారు. తమ ప్రియతమ హీరో, నేతను ముఖ్యమంత్రికాకుండా అడ్డుతగిలితే మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకూ

## పిఠాపురం టీడీపీలో అనూహ్య పరిణామం..

- బాధ్యతల నుంచి వర్మ తొలగింపు.. మీడియా ముందు కన్నీళ్లు
- పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల నుంచి మాజీ ఎమ్మెల్యే వర్మ తొలగింపు
- నియోజకవర్గ పార్టీ వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు అధిష్ఠానం కసరత్తు
- మీడియా సమావేశంలో భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమైన వర్మ
- కూటమిలో ఇబ్బందులు రాకుండా తానే కమిటీని కోరానని వర్మ వెల్లడి
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ



పిఠాపురం నియోజకవర్గంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆ బాధ్యతల నుంచి అధిష్ఠానం తప్పించింది. ఈ నిర్ణయం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ఏర్పాటుపై టీడీపీ అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తనను ఇంఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంపై స్పందిస్తూ,



2లో

## రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు హరీశ్ రావు ఆగ్రహం

- వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన
- నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శ
- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ

## తమిళనాడు రాజకీయాలపై డీకే శివకుమార్ హాట్ కామెంట్స్

- తమిళనాడు గవర్నర్ తీరుపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు
- నటుడు విజయ్ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వకపోవడం సరికాదు
- గతంలో యడియూరప్ప, వాజ్‌పేయిలకు ఇలాగే అవకాశం ఇచ్చారని గుర్తు చేసిన డీకే
- మెజారిటీ నిరూపించుకునే అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం

2లో

## ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్.. రూ. 2,200 కోట్ల భారీ పెట్టుబడి

- ఏపీకి వచ్చిన ప్రముఖ మోటార్‌సైకిల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్
- సత్యవేడులో రూ. 2,200 కోట్లతో భారీ తయారీ యూనిట్ ఏర్పాటు
- తమిళనాడు వెలుపల సంస్థ ఏర్పాటు చేస్తున్న తొలి ప్లాంట్ ఇదే
- ప్రాజెక్టు ద్వారా దాదాపు 5,000 ఉద్యోగాల కల్పన
- పెట్టుబడికి ఆమోదం తెలిపిన ఏపీ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ఊతం లభించింది. ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం, ఐకానిక్ మోటార్‌సైకిల్ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన నూతన తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనుంది.

2లో

# బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్..

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు (మే 7) అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవి అధికారికంగా ముగిసింది."భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174, క్లాజ్ 2 ప్రకారం నాకు దఖలుపడిన అధికారాలను ఉపయోగించి, పశ్చిమ బెంగాల్ శాసనసభను 2026 మే 7 నుంచి రద్దు చేస్తున్నాను" అని గవర్నర్ తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలను అంగీకరించని మమతా బెనర్జీ, ముఖ్యమంత్రి




పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తడంతో గవర్నర్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు, ఈ పరిణామంపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) ట్యాంపరింగ్ ద్వారానే బీజేపీ గెలిచిందని ఆమె ఆరోపించారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీతో కుమ్మక్కై తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నిందని విమర్శించారు. బీజేపీ విజయాన్ని "అనైతికం" అని ఆమె అభివర్ణించారు.గవర్నర్ నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఎల్లుండి బీజేపీ నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరనున్నట్టు సమాచారం.

# విజయ్‌కు మళ్లీ గవర్నర్ మొండిచేయి..

వెనుకాడబోమని టీవీకే ఎమ్మెల్యేలు ప్రతినబూనారన్న వార్త తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. 24 గంటల వ్యవధిలో రెండుసార్లు ప్రత్యేకంగా కలిసి అభ్యర్థించినా గవర్నర్ మనసు మార్చుకోకపోవడంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయపోరాటానికి సిద్ధపడేందుకు టీవీకే రెడీగా ఉందన్న వార్త చక్కర్లు కొడుతోంది. ఆలోపు భావసారూప్య పార్టీల మద్దతు కూడగట్టేందుకూ టీవీకే శతథా ప్రయత్నిస్తోంది. టీవీకే అభ్యర్థనతో మద్దతు ఇచ్చే ఆలోచన ఉన్నా బీజేపీ ఒత్తిడి కారణంగా అంతటి సాహసం చేసే దమ్ములేక అన్నాడీఎంకే మిన్నకుండిపోయిందని వార్తలు వినవస్తున్నాయి. టీవీకే కూటమిలోకి దూకేయకుండా తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఇప్పటికే అన్నాడీఎంకే రిసార్ట్ రాజకీయాలకు శ్రీకారం చుట్టింది. అటు అన్నాడీఎం కలిసిరాక, ఇటు ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు సరిపోక విజయ్ ఇతర పార్టీల అగ్రనేతలతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో తమిళనాట ఏ పార్టీ/కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందనే దానిపై తలపండిన రాజకీయ పండితులు సైతం ఎటూ తేల్చలేకపోతున్నారు.

**మరోసారి లోక్‌భవన్‌కు..**

గవర్నర్ అర్లేకర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విజయ్ గురువారం లోక్‌భవన్‌కు వెళ్లారు. తమకు అవకాశమిస్తే అసెంబ్లీ బల నిరూపణ చేసుకుంటామని గవర్నర్‌ను లిఖితపూర్వకంగా అభ్యర్థించారు. ఇందుకు గవర్నర్ నుంచి సానుకూల స్పందన కరువైంది. 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో వస్తేనే సాధారణ మెజార్టీ సాధించినట్లు భావించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమిస్తానని విజయ్‌కు గవర్నర్ స్పష్టంచేశారు. తమకంటే ముందుగా మరే పార్టీ లేదా కూటమికి ప్రభుత్వ ఏర్పాటు అవకాశం ఇవ్వొద్దని విజయ్ కోరారని, అందుకు గవర్నర్ సమ్మతి తెలిపారని లోక్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. గవర్నర్‌తో విజయ్ భేటీ 40 నిమిషాల్లోపే ముగిసింది.

**అనూహ్యంగా షణ్ముగం రాజీనామా**

అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం గురువారం రాత్రి అనూహ్యంగా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. ఢిల్లీకొచ్చి సంబంధిత ఉన్నతాధికారికి తన రాజీనామా లేఖను అందజేశారు.

విజయ్‌తో అన్నాడీఎంకే పొత్తు పెట్టుకుంటే రాష్ట్రానికి క్షేమదాయకమని ఫలితాలు వెల్లడయ్యాక షణ్ముగం వ్యాఖ్యానించడం తెల్సిందే. దీంతో అన్నాడీఎంకేను చీల్చి తన వర్గం ఎమ్మెల్యేలను టీవీకేకు మద్దతు ఇచ్చేలాచేసి ప్రభుత్వ ఏర్పాటుకు షణ్ముగం ప్రయత్నిస్తున్నారని వార్తలొచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. "దీనిపై నేనేమీ మాట్లాడను. నాకేమీ తెలియదు" అని అన్నారు. డీఎంకేతో అన్నాడీఎంకే పొత్తు ప్రతిపాదనలను మొదట్నుంచీ షణ్ముగం వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. పనయూర్‌లో టీవీకే ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఇక్కడ ఏ నిర్ణయాలు తీసుకున్నారనేది తెలియరాలేదు. అందరూ ఐక్యంగా ఉండాలని విజయ్ కోరుకుంటున్నారని పార్టీ ముఖ్యనేత తెలిపారు. "పార్టీ అనేది అసెంబ్లీలో బలనిరూపణ చేసుకుంటుంది. మొత్తం ఎమ్మెల్యేల జాబితాను ముందస్తుగా అడగాల్సిన అవసరం గవర్నర్‌కు ఏముంది? ఉద్దేశపూర్వకంగా బీజేపీ గవర్నర్‌తో తమిళనాట రాజకీయ అస్థిరతను సృష్టిస్తోంది. గవర్నర్ వైఖరిపై శుక్రవారం నిరసనర్యాలీలు కొనసాగుతాయి" అని కాంగ్రెస్ తెలిపింది.

# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు హరీశ్ రావు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెల ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితిని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శించారు.తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు.నేను వారిలా ఏసీ గదిలో కూర్చుని మాట్లాడటం లేదని విమర్శించారు. రైతుల మధ్య నిల్చుని, వారి గోడు విని మాట్లాడుతున్నానని అన్నారు. కల్లాలలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తేమ పరీక్షకు పదిరోజులు, గోనె సంచులకు వారం రోజులు, కాంటా (తూకం) పెట్టడానికి మరో వారం రోజులు పడుతుందని ఆరోపించారు. మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి నాలుగైదు బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని హరీశ్ రావు అన్నారు. చౌటుప్పల్ మార్కెట్‌లో వర్షం పడితే కనుక వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తరుగు పెడితే తోలు తీస్తామని గతంలో సీఎం చెప్పారని, ఇప్పుడు బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

# పిఠాపురం టీడీపీలో అనూహ్య పరిణామం..




కన్నీళ్లు ఆపుకోలేక ప్రెస్ మీట్ మధ్యలోనే లేచి వెళ్లిపోయారు. అంతకుముందు వర్మ మాట్లాడుతూ.. పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకే పనిచేశానని, పార్టీ బలోపేతం కోసమే కృషి చేశానని, ఎన్నడూ వ్యతిరేకంగా పనిచేయలేదని అన్నారు. పిఠాపురంలో ఎన్డీయే కూటమిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే, పార్టీ వ్యవహారాల నిర్వహణకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తానే స్వయంగా మంత్రి నారా లోకేశ్‌ను కోరినట్లు వర్మ సంచలన విషయం వెల్లడించారు. తాను ఒక్కడినే అన్ని పనులు చూడటం కష్టంగా ఉందని, అందుకే కమిటీ వేయమని అడిగానని, ఈ నేపథ్యంలోనే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని తన అనుచరులకు వర్మ వివరించినట్లు సమాచారం. కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా పార్టీలో మార్పులు సహజమని, అధిష్ఠానం పార్టీ శ్రేయస్సు కోసమే నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. పిఠాపురంలో పార్టీని నేతలే నడిపిస్తారని, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.మొత్తం మీద పిఠాపురం వంటి కీలక నియోజకవర్గంలో వర్మను బాధ్యతల నుంచి తప్పించడం ఆసక్తికరంగా మారింది. త్వరలో ఏర్పాటు చేయబోయే కమిటీలో వర్మకు స్థానం కల్పిస్తారా? లేదా? అన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# సంపద సృష్టితోనే సంక్షేమం..

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో ప్రారంభమైంది. రాష్ట్ర పాలనలో కీలకమైన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కించుకున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రులు, అధికారులు స్టాండింగ్ ఓవేషన్‌తో ఘనంగా అభినందనలు తెలిపారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, గ్రామ స్థాయి అధికారి నుంచి మంత్రుల వరకు అందరి సమష్టి కృషి ఫలితమని సీఎం పేర్కొన్నారు. గత పాలనలో రాష్ట్రం విధ్వంసం.. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతోపన్యాసం చేస్తూ, రాష్ట్ర పరిపాలనపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మనకు సంక్రమించాయి. అంతేకాకుండా, 94 కేంద్ర పథకాల నుంచి సుమారు రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించింది. చెల్లించాల్సిన బిల్లులు రూ.1.30 లక్షల కోట్లు కూడా మనపైనే రుద్దారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలు పడి విధ్వంసమయ్యాయి" అని చంద్రబాబు వివరించారు.సంపద సృష్టితోనే సంక్షేమం.. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలిప్రస్తుతం తమ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. "సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి అనేవి ఒకదానికొకటి ముడిపడిన చక్రం లాంటివి. అభివృద్ధి లేకుండా సంపద రాదు, సంపద లేకుండా సంక్షేమం సాధ్యం కాదు. డబ్బులు లేవని కూర్చోవడం కాదు, సంపదను సృష్టించే పని చేయాలి, చేద్దాం" అని అధికారులకు పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం విజయవంతమవుతుందని స్పష్టం చేశారు.

**జవాబుదారీతనం అత్యంత ముఖ్యం**

పరిపాలనలో జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. "ప్రజల నుంచి వచ్చే ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే. కొందరు అధికారులు వాటిని పైకి కిందకు తిప్పుతున్నారు, ఈ వైఖరి మారాలి. ఆర్థికపరమైన ఫిర్యాదులపైనా విచారణ జరిపి, అర్హమైన వాటిని వెంటనే పరిష్కరించాలి. 2027 మార్చి నాటికి రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయాలి" అని అధికారులకు గడువు విధించారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతిని సీఎం వివరించారు. "నా కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేయడం గర్వంగా భావించేవాళ్లం. అలాంటి దిగ్గజ సంస్థను ఇప్పుడు ఏపీకి తీసుకువచ్చాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాయి. రూ.23 లక్షల కోట్ల విలువైన ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని చంద్రబాబు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌తో పాటు డేటా, ఏఐ, క్వాంటం టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రుల సింగపూర్ పర్యటన వివరాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, విద్య-వైద్యం వంటి అంశాలపై కూడా ఈ సదస్సులో సమీక్షించనున్నారు.

# ఏపీలో వాహన రిజిస్ట్రేషన్ ఇక 24 గంటల్లోనే..

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం 24 గంటల్లోనే శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికానుంది. ఈ మేరకు రవాణా శాఖ రూపొందించిన కొత్త విధానానికి ఈ వారంలోనే ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. వాహనాల రిజిస్ట్రేషన్‌లో జరుగుతున్న జాప్యంపై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దీంతో రవాణా శాఖ ఈ కొత్త విధానాన్ని ప్రతిపాదించింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 27 వేల వాహనాలు శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన 24 గంటల్లోపు రవాణా శాఖ అధికారులు శాశ్వత రిజిస్ట్రేషన్‌ను ఆమోదించాలి. ఫ్యాన్సీ నంబర్లు కోరుకునే వారికి ఈ నిబంధన వర్తించదు. ఒకవేళ అధికారులు గడువులోగా ఆమోదం తెలపడంలో విఫలమైతే సిస్టమ్ ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్‌కు ఆమోదం తెలుపుతుంది. సెలవు రోజుల్లో కూడా అధికారులు ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. తొలుత శాశ్వత రిజిస్ట్రేషన్ అధికారాన్ని డీలర్లకే అప్పగించాలని సీఎం సూచించినప్పటికీ, న్యాయపరమైన చిక్కులు రావొచ్చని అధికారులు వివరించారు. దీంతో రిజిస్ట్రేషన్ అధికారాన్ని రవాణా శాఖ వద్దే ఉంచి, 24 గంటల కాలపరిమితితో కూడిన విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ దస్త్రం ప్రభుత్వ ఆమోదం పొందగానే కొత్త విధానం అమల్లోకి రానుంది.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని అన్నారు. దాడులు చేయడం, దౌర్జన్యాలకు దిగడం తమ సంస్కృతి కాదని అన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు తమ సహనాన్ని పరీక్షించవద్దని బండి సంజయ్ అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతల నీతి వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. పదేళ్లలో ఆ పార్టీ చేసిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలన రజాకార్లను తలపించిందని ఆరోపించారు. దాడుల సంస్కృతిని ఆ పార్టీయే ఆరంభించిందని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన ప్రజాసంగ్రామయాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని అన్నారు. నాడు పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. మహిళా కార్యకర్తలపై కూడా దాడులు చేశారని ధ్వజమెత్తారు. గతంలో చేసిన దాడులను మరిచిపోయి ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

# ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్.. రూ. 2,200 కోట్ల భారీ పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

1901లో సంస్థ ప్రారంభమైన నాటి నుంచి తమిళనాడు వెలుపల ఇంత భారీ స్థాయిలో విస్తరించడం ఇదే తొలిసారి కావడం విశేషం.తిరుపతి జిల్లా సత్యవేడులో ఈ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం కంపెనీ రెండు దశల్లో సుమారు రూ. 2,200 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. ఈ ప్లాంట్ ద్వారా రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ సామర్థ్యం దాదాపు 9 లక్షల యూనిట్లు పెరగనుంది. ఈ ప్రాజెక్టు కోసం సత్యవేడు మండలంలోని వన్నెలూరు (233.76 ఎకరాలు), రాళ్ళకుప్పం (42.38 ఎకరాలు) గ్రామాల్లో ప్రభుత్వం మొత్తం 267 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశలో ప్రధాన తయారీ యూనిట్‌తో పాటు, ఒక ప్రత్యేక వెండర్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల సంస్థకు చెందిన సరఫరాదారులు కూడా ఏపీకి

తరలివచ్చి, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆటోమోటివ్ తయారీ క్లస్టర్ ఏర్పడటానికి దోహదపడుతుంది. మొదటి దశ 2029 నాటికి, రెండో దశ 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పరిణామంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "రాయల్ ఎన్‌ఫీల్డ్ కేవలం ఒక మోటార్‌సైకిల్ బ్రాండ్ కాదు, అది వారసత్వం, నాణ్యతకు ఒక ప్రతీక. ఇంతటి ఐకానిక్ కంపెనీని ఏపీకి స్వాగతిస్తున్నందుకు గర్వంగా ఉంది. వ్యాపార నిర్వహణలో ఏపీ వేగం, ఇక్కడి మౌలిక సదుపాయాలకు ఈ పెట్టుబడి నిదర్శనం. ఈ ప్లాంట్‌తో పాటుగా వచ్చే అనుబంధ పరిశ్రమలతో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి ఆటోమొబైల్, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న మా లక్ష్యం మరింత బలపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి మరింత వేగవంతం కానుంది.

# తమిళనాడు రాజకీయాలపై డీకే శివకుమార్ హాట్ కామెంట్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల తీర్పును, మనోభావాలను గౌరవించాలని గవర్నర్‌కు సూచన నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం నిరాకరిస్తూ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీసుకున్న నిర్ణయంపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. గవర్నర్ చర్య పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన విమర్శించారు. గురువారం బెంగళూరులోని విధాన సౌధలో విలేకరులతో మాట్లాడుతూ, సంఖ్యాబలం ఉన్న పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించి, మెజారిటీ నిరూపించుకోకుండా అడ్డుకునే అధికారం గవర్నర్‌కు లేదని స్పష్టం చేశారు. "ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను అడ్డుకునే అధికారం తమిళనాడు గవర్నర్‌కు ఏమాత్రం లేదు. ఆయన ప్రవర్తన సరైనది కాదు" అని డీకే శివకుమార్ అన్నారు.గతంలో కర్ణాటక, జాతీయ స్థాయిలో జరిగిన రాజకీయ పరిణామాలను ఆయన గుర్తుచేశారు.



# అన్నదేవరపేట రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపనకు ఎంపీ పురందేశ్వరి, రూడా ఛైర్మన్‌లకు ఆహ్వానం

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 7:** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణ శంఖు స్థాపన కార్యక్రమానికిరావాలని కోరుతూ, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరిని, రూడా చైర్మన్ మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు అనంత వెంకటరమణ చౌదరిని కలిసి ఆహ్వాన శుభలేఖ లను అందచేసి నట్లు యువనాయకులు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు. ఆలయ భూమిపూజకు ఆహ్వానించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ నెల 11 న శంఖుస్థాపనకు ముహూర్తం ఖరారు ఐయిందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన పండుగ వాతావరణంలో, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్యతో పాటు పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, డాక్టర్ పసుపులేటి దత్తాత్రేయులు, తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణ మోహన్, అర్చకులు పెద్దింటి భార్గవ, డాక్టర్ రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు ఘన సత్కారం

## వివాహ శుభకార్యానికి విచ్చేసిన ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 07:** పోలవరం మండలంలోని ఏపీ ట్రైకర్ ఛైర్మన్ బోరగం శ్రీనివాసులు మేనల్లుడు వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పుట్టా మహేష్ యాదవ్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుకరించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా ఇరువురు స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. పోలవరం ప్రాంత ప్రజలతో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆత్మీయంగా మమేకమయ్యారు. వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 07:** ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఈ నెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు దేవస్థానంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు ప్రత్యేక ఆహ్వానితులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి గడ్డమణుగు రవికుమార్ గురువారం జీలుగుమిల్లిలో విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన మండపం-2, రూ.12.50 కోట్లతో నిర్మించిన భక్తుల క్యూ కాంప్లెక్స్, రూ.4.50 కోట్లతో నిర్మించిన శివాలయ ఐదు అంతస్తుల రాజగోపురాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మద్దిపాటి వెంకటరాజు వ్యవహరించనుండగా, ముఖ్య అతిథులుగా మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ హాజరుకానున్నారు. అతిథులుగా ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎండోమెంట్ ఎం. హరి జవహర్లాల్, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, కె వెట్రి సెల్వి పాల్గొననున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పుట్టా మహేష్ కుమార్, చిర్రి బాలరాజు, ధర్మకర్త మండలి అధ్యక్షులు ఎస్. సుధాకర్ రావు, అనువంశిక ధర్మకర్త ఎస్. నివృత్ రావు, కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

# అక్రమ లాక్ అవుట్, అక్రమ సస్పెన్షన్లు ఎత్తి వేయాలి

**కడియం పేపర్ మిల్ కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలి ● సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు డిమాండ్**




**తాళ్లపూడి, వజ్ర భారతి మే 7:** కడియం పేపర్ మిల్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కారం చేయాలని, అక్రమ లాక్ అవుట్, అక్రమ సస్పెన్షన్లు ఎత్తి వేయాలని, తక్షణమే సమస్య పరిష్కరించాలని తాళ్లపూడి మెయిన్ రోడ్ లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ నందు కాంట్రాక్టు కార్మికులు ఏప్రిల్ 27 నుండి వేతన పెంపు, పర్మినెంట్, స్కిల్ అప్రెడేషన్ ఇతర న్యాయమైన డిమాండ్స్ పై సమ్మె చేస్తున్నా, పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికుల సమస్యను చర్చలు ద్వారా పరిష్కరించకుండా కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపిన పర్మినెంట్ యూనియన్ నాయకులను అక్రమంగా సస్పెండ్ చేసిందని యాజమాన్యం నిరంకుశ వైఖరిని ఖండించారు. ప్రభుత్వం అనుమతి లేకుండా పర్మినెంట్ కార్మికుల ఉత్పత్తి చేస్తున్నా, ఏకపక్షంగా మిల్లు లాకౌట్ పెట్టడం దుర్మార్గం అని అన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారంకు యాజమాన్యం స్పష్టమైన వ్రాత పూర్వక హామీ ఇచ్చి, అక్రమ సస్పెండ్, అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ఎటువంటి కక్షసాధింపు చర్యలు లేకుండా లేబర్ డిపార్ట్మెంట్ చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యం నిరాకుశ వైఖరి వదిలి కార్మికుల సమస్యలు పరిష్కరించ కుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ వల్లేపల్లి నరసింహమూర్తి, నాయకులు అక్క బత్తుల వరప్రసాద్, ఇమ్మిడి శెట్టి నరసింహ మూర్తి, రాజేష్ కుమార్, ఎస్.కే బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం, యోగా వంటి ప్రకృతి ఆధారిత చికిత్సలను ప్రజలు అలవాటు చేసుకోవాలి

## ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్




**తుగ్గలి మే 7( వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోనే రాతన గ్రామంలో గురువారం ఆయుష్ వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలి కారణంగా అనేక రకాల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ఆయుష్ వైద్య విధానాలు శరీరానికి సహజ రీతిలో రోగ నిరోధక శక్తిని పెంచి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు వెంటనే మందులపై ఆధారపడకుండా ఆయుర్వేదం, యోగా వంటి ప్రకృతి ఆధారిత చికిత్సలను ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, యోగా ప్రాముఖ్యత, దినచర్యలో పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమ్మ, ఎం ఎల్ హెచ్ పి శివ పార్వతి, ఎం పి హెచ్ ఎ లు శ్రీదేవి, రామాంజనేయులు, ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బానిస బ్రతుకు కంటే పోరాడి మరణించడమే మిన్న అని గర్జించి తెల్లదొరల గుండెల్లో నిదురపోయిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ...

**సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు...**



**తణుకు, వజ్రభారతి, మే 7:** బానిస బ్రతుకు కంటే పోరాడి మరణించడం మిన్న అని గర్జించి,తెల్లదొరల గుండెల్లో నిదురపోయిన విప్లవ వీరుడు,మన్యం పులి అల్లూరి సీతారామరాజు అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా గురువారం తణుకులోని సీపీఐ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూకేవలం 27 ఏళ్ల ప్రాయం లోనే మాతృభూమి విముక్తి కోసం అల్లూరి చేసిన ప్రాణత్యాగం వెలకట్టలేనిద ని భీమారావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి ప్రదర్శించిన ధైర్యం, తెగువ యువతకు, రాబోయే తరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొంటూ నివాళు లర్పించారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు,సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి,గార ప్రసాద్,నూనె రాధాకృష్ణ,వేంద్ర విఘ్నేశ్వర రావు, శ్రీనివాస్, సత్యనారా యణ తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# వనంపల్లిలో దెబ్బతిన్న కల్వర్టు పరిశీలించిన ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర, వజ్ర భారతి, మే 7:** పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వనంపల్లి గ్రామ ప్రవేశద్వారం వద్ద ప్రధాన రహదారిపై ఉన్న మురుగు డ్రైన్ కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే వనంపల్లి గ్రామానికి చేరుకుని దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు కూడా త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిర్ల బాలాజీ రెడ్డి, వెలగల మల్లిఖార్జున రెడ్డి, తోలేటి రాంబాబు, కట్టా బాలాజీ వనకుమార్, కట్టా రమణ, కదలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**61 మందికి రూ. 37.05 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పోడూరు/ఆచంట, వజ్రభారతి, మే 7:** ఆచంట నియోజకవర్గంలోని పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మరోసారి ఊరట లభించింది. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 61 మంది బాధితులకు మొత్తం రూ. 37,05,680/- నగదు విలువగల చెక్కులను మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొమ్ముచిక్కాల కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల మరియు గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూట్స్ స్కూల్ విద్యార్థులు వరుసగా రెండోసారి టౌన్ ఫస్ట్

## పదో తరగతి పరీక్షల్లో టౌన్ ఫస్ట్ వచ్చిన విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ.

## రూట్స్ స్కూల్ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు, వజ్ర భారతి, మే 7:** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక రూట్స్ స్కూల్ విద్యార్థులు వరుసగా రెండవసారి తణుకు టౌన్ ఫస్ట్ గా నిలిచినట్లు స్కూలు ప్రిన్సిపాల్ ఎల్.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తణుకు టౌన్ ఫస్ట్ సాధించిన రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్ విద్యార్థిని పి.బాల సత్య హరిణి 596/600 ను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం తన కార్యాలయంలో ఒక ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేసి శాలువా, మెమెంటో మరియు పుష్ప గుచ్ఛలతో అభినందించారు. రూట్స్ స్కూల్ విద్యార్థిని పి.బాలసత్యహరిణికి టౌన్ ఫస్ట్ రావడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.కె.త్రిపాఠి, డైరెక్టర్స్ బి. విద్యాకాంత్, సుధాకర్ వర్మ, కూటమి నాయకులు మరియు తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ధర్మవరం, రాచపల్లిలో పర్యటించిన ముదునూరి మురళీకృష్ణంరాజు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 7:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం, రాచపల్లి గ్రామాల్లో నిర్వహించిన కుటుంబ వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు. ధర్మవరం గ్రామంలో జువ్వల ముసలయ్య కుటుంబం నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన ముదునూరి మురళీకృష్ణంరాజు, ముదునూరి సీతారామరాజుతో కలిసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాచపల్లి గ్రామంలో కాసాని నాగేశ్వరరావు--అనంతలక్ష్మి దంపతుల కుమారుడు ప్రసాద్ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ల ఏసు, మారెళ్ల అప్పన్నబాబు, బత్తిన సామ్యూల్, మరోతు బాబ్జి, గొర్ల రాంబాబు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ఘనంగా దామోదరం సంజీవయ్య వర్ధంతి

## యువత సంజీవయ్య స్ఫూర్తితో ఎదగాలి



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే07 :** మండల కేంద్రం జీలుగుమిల్లిలో దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలి దళిత ముఖ్యమంత్రి, దాసు జాతి ముద్దుబిడ్డ దామోదరం సంజీవయ్య వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు నేలటూరి సత్యం మాస్టర్ మాట్లాడుతూ యువత సంజీవయ్య స్ఫూర్తితో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అర్చకత్వాన్ని ఉపాధిగా కొనసాగిస్తున్న మాల దాసర్లకు దేవాదాయ ధర్మాదాయ శాఖలో ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా, ఏఐసీసీ అధ్యక్షుడిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. దాసులంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి సంక్షేమ సంఘం సభ్యులు గడ్డం రామదాసు, జెట్టి రామకృష్ణ, ఉర్ల బాబి, కిరణ్, కోరం చెన్నకేశవ, బట్టు సందీప్, రాకేష్, పాలకొండ నరసింహ, బంటి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీలు నిర్వహించిన ఏవో జోకా అమృత





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 7:-** ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి, ఏలూరు గ్రామాల్లో ఉన్నఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు,పురుగుమందుల స్టాక్ రిజిస్టర్లు,విక్రయ రికార్డులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు మాత్రమే విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. రైతులు ఎరువులు, పురుగుమందులు,విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే విత్తనాలను రైతులకు విక్రయించే ముందు వాటి మొలక శాతం నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులు,గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందేలా నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలిపారు.

# టీ.నర్సాపురంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**టీ.నర్సాపురం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఫిబ్రవరి మే 07 :** టీ.నర్సాపురం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం ఆయన 102వ వర్ధంతి సందర్భంగా సామాజిక కార్యకర్తలు, డ్రైవర్లు సంయుక్త ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. 38 సంవత్సరాల క్రితం అల్లూరి సీతారామరాజు ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో, దివంగత ఎంపీ నటశేఖర కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ విగ్రహానికి టీ.నర్సాపురం సీనియర్ డ్రైవర్ జోనుబోయిన కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ, తెలుగు జాతి కీర్తి పతాక అయిన అల్లూరి సీతారామరాజు కేవలం 27 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, గిరిజనుల హక్కులు మరియు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారు. మద్రాస్ ఫారెస్ట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి నిర్మూలన కోసం 1922-1924 మధ్య జరిగిన రంప విప్లవంలో ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారు. నేటి యువత అల్లూరి నుంచి ధైర్యం, త్యాగం, సంఘటితం అనే మూడు గొప్ప పాఠాలు నేర్చుకోవాలని, అల్లూరి స్ఫూర్తితో టీ.నర్సాపురం మండల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు, డ్రైవర్లు పింగుల మధు, కొరివి నాగేశ్వరరావు, నారపాం దుర్గారావు, బూసి జయరాజు, బత్తుల నాగేశ్వరరావు, మారుమూళ్ళ రామస్వామి, చిన్నం జాన్, కొక్కిరిగడ్డ కాంతయ్యతో పాటు స్థానిక యువకులు కొక్కిరిగడ్డ సుందరం, శీలం ఇమ్మానియేల్, శీలం సులేమాన్, ధూబా లాజర్, ఎం. వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజుకు జోహార్లు అర్పించారు.

# నేడు రాంపురం కొట్టాలకుకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రాక !



**తుగ్గలి మే 07 (వజ్రభారతి న్యూస్):** మండలం పరిధిలోనే రాంపురం కొట్టాల గ్రామానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు మాజీ సర్పంచ్ కమల్ భాష వైఎస్ఆర్సిపి గంగాధర, గోవిందు వాు స్సేన్ , తె లి పా ర ు . గురువారం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకుడు సుంకన్న గృహప్రవేశా కార్యక్రమానికి హాజరవుతున్నట్లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తెలిపారు. అలాగే రాంపురం కొట్టాల గ్రామ ప్రజలు సమస్యల గురించి తెలుసుకోనున్నారు. అని వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ కమల్ భాష తెలిపారు రాంపురం, రాంపురం కొట్టాల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని తెలిపారు.


# ఎమ్మిగనూరు పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన కంబగిరి రాముడు

## పట్టణంలో ప్రశాంత వాతావరణనికి ప్రతి ఒక్కరూ సహకరించాలి... సీఐ



**ఎమ్మిగనూరు మే 06, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** ఎమ్మిగనూరు పట్టణ నూతన సీఐగా కంబగిరి రాముడు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి, ఎర్రన్న, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తామని, శాంతియుత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# గొల్లప్రోలు సీతారామస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు నియామకాల్లో కూటమి పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ డిమాండ్



చిట్టా మధు పట్టణ అధ్యక్షుడు గొల్లప్రోలు

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,7:-** గొల్లప్రోలు పట్టణ భారతీయ జనతా పార్టీ తరపున, పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ, హిందూ దేవాలయాలకు ఏర్పాటు చేసే పాలకవర్గ కమిటీలలో కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, తెలుగుదేశం పార్టీతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గొల్లప్రోలు గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానం (విష్ణువులయం) ట్రస్టు బోర్డు కమిటీ నియామకాల విషయంలో సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి, దేవాలయ అభివృద్ధి, పూజా కార్యక్రమాలు, విష్ణు సహస్రనామాలు, లలిత సహస్రనామాలు, అష్టోత్తరాలు వంటి ధార్మిక కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించగల అర్హత కలిగినవారినే ధర్మకర్తల మండలి చైర్మన్‌గా, సభ్యులుగా నియమించాలని ఆయన కోరారు. దేవాలయాల పరిపాలనలో రాజకీయ ప్రభావం లేకుండా, ధర్మపరమైన అవగాహన ఉన్నవారికి మాత్రమే అవకాశం ఇవ్వాలని, ఎన్నికల ముందు నుంచి కూటమి కోసం పనిచేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను గుర్తించి న్యాయంగా పదవులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనర్హులు లేదా రాజకీయ ప్రభావంతో నిర్ణయాలు జరిగితే దేవాలయాల ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితులను పార్టీ సహించబోదని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ స్థిరత్వానికి విఘాతం కలిగించే విధంగా ఎటువంటి చర్యలు జరిగినా, ప్రజాస్వామ్య మార్గంలో ఆందోళనకు దిగుతామని తెలిపారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వం దీర్ఘకాలం కొనసాగాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్షించిన నేపథ్యంలో, కూటమి ఐక్యతను దెబ్బతీయే ప్రయత్నాలు ఎవరు చేసినా సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు కాకినాడ దేవాదాయ శాఖకు సంబంధించి పార్టీ తరపున వినతిపత్రం కూడా సమర్పించబడినట్లు చిట్టా మధు తెలిపారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 7:-** మండలం భద్రవరం గ్రామంలో రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు మీ భూమి మీ హక్కు పై అవగాహన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మీ భూమి మీ హక్కు ద్వారా చేపట్టిన రీ సర్వే అనంతరం ల్యాండ్ పార్సిల్ మ్యాప్ నెంబర్ గల ప్రభుత్వ రాజముద్ర గల పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటగా భద్రవరం గ్రామం నుండి రైతులకు ప్రభుత్వ రాజముంద్రితో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేపట్టటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కుసరాజు,ఎంపీడీవో రామరాజు వర్మ, నియేజకవర్గ టి యన్ టి యూ సి అధ్యక్షులు జీగటాపు సూరిబాబు. ఎంపీటీసీ కొప్పుల బాబ్జి,అధ్యక్షుడు వీఆర్వో బాలరాజు,పలువురు రైతులు పాల్గొన్నారు.



## పి.ఎం.డి.ఎస్ తో వైవిధ్యమైన పంటల సాగు

### వ్యవసాయ అధికారి పి. గాంధీ



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు మే :- 7:** పి.ఎం.డి.ఎస్ ప్రక్రియతో రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు. శంఖవరంలో ఈ ప్రక్రియలో ఉన్న సాగును పరిశీలించి ఎల్నినో ప్రభావం వల్ల ఈ పంట కాలంలో ప్రధాన పంట వేయలేకపోయినా ఈ ప్రక్రియతో రైతులకు నిరంతర ఆదాయంతోపాటు నేల సారం పెరిగి ,తేమ శాతాన్ని,జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవచ్చని,పశువులకు నాణ్యమైన పశుగ్రాసాన్ని పొందవచ్చని వివరించారు. అనంతరం నూర్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు కొనుగోలు నాణ్యతా ప్రమాణాల గూర్చి వివరించారు. ఏ ఈ ఓ శ్రీనివాస్, వ్యవసాయ సహాయకుడు క్రాంతి, ప్రకృతి వ్యవసాయ ఎం టి రామరాజు,రమేష్,రైతులు పాల్గొన్నారు.

## వింజరం గ్రామంలో ఒకే నెల ఒకే గ్రామం -- నాలుగు సందర్శనలు



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే07:** పోలవరం మండలం వింజరం గ్రామంలో గురువారం మండల డిప్యూటీ తాసిల్దార్ కంభాపాటు కంభం పాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒకే నెల ఒకే గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ కొత్త కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఒక నెల, ఒక గ్రామం , నాలుగు దఫాలుగా గ్రామ సందర్శన పేరుతో ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అమలు చేస్తున్నామని చెప్పారు.అలాగే ఈ సదస్సులో రీ-సర్వే, మ్యుటేషన్, అడంగల్ సవరణలు, సరిహద్దు వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించినట్లు వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస బాబు, ఫారెస్ట్ ఎఫ్ఎస్ఓ సోమరాజు, ఎఫ్బీఓ నరసింహారావు, విఆర్ఓ సింగన్న దొర, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి శ్రేణుల్లో విషాదం

### రాజబాబు అకాల మృతి తీరనిలోటు

**గొందికొత్తపల్లిలో మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ పర్వత రాజబాబు**

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 7 :** శంఖవరం మండలం పరిధిలోని గొందుకొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈగల రాజబాబు ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది ఈ విషయం తెలుసుకున్న శంఖవరం మండల ఎంపీపీ పర్వత రాజబాబు గురువారం గొంది కొత్తపల్లి లోని రాజబాబు నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి రాజబాబు ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే ఒక అత్యంత నిబద్ధత కలిగిన నాయకుడిని వైసీపీ కోల్పోయిందని రాజబాబు మరణం నియోజకవర్గ పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు మృతుడి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ఈ తీరని కష్టాన్ని తట్టుకునే శక్తిని ఆ దేవుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈగల అప్పారావు సర్పంచ్ ఈగల రవి ఈగల గంగ డాక్టర్ ఎడ్ల సత్యనారాయణ తో పాటు స్థానిక వైసిపి ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలకు పెద్దపీట
- సీఎం సహాయనిధి నుంచి బాధితులకు నిధులు మంజూరు
- 78 మందికి రూ. 61.33 లక్షలు చెక్కులు అందజేత
- ఇప్పటివరకు 1004 మందికి రూ. 7కోట్లు.50లక్ష లకు పైగా పంపిణీ






**తణుకు, వజ్రభారతి, మే 07:** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. తణుకు నియోజకవర్గానికి సంబంధించి 78 మంది బాధితులకు రూ. 61.33 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాధాకృష్ణ గురువారం అందజేసి మాట్లాడారు. సొంత ఖర్చులతో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థికంగా చేయూత ఇస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తణుకు నియోజకవర్గంలో 1004 మందికి రూ. 7.63 కోట్లు మేర ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలో సరైన సమయంలో వైద్యం పొందలేని పరిస్థితుల్లో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద మనసుతో బాధితులపై ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుంచి నిధులు విడుదల చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా తణుకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీఎం సహాయనిది నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఏ కుటుంబానికీ ఆర్థిక సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సైతం వైద్య సదుపాయాలు మెరుగుపరిచి అందుకు అనుగుణంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన పరికరాలు సమకూర్చడంతో పాటు సిబ్బంది నియామకాన్ని మరింత వేగవంతంగా పెంచి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమం




**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 7:-** మండలంలో ఎర్రవరం,కొత్త ఎర్రవరం గ్రామాలలో విద్యార్థుల ను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే నమోదు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.కొత్త ఎర్రవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కన్న బాబు,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.నెహ్రూ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న విద్యా విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యార్థులకు లభిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరించారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తమ ప్రతిభను తెలియజేస్తూ బడి ఈడు కలిగిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మైరాల కనకారావు,ఆకుల నాని పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ విద్యా ప్రాధాన్యతను వివరించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞు లైన ఉపాధ్యాయులతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్నామని ,తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే విద్యార్థుల నమోదు పరంగా ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.జ్యోతి,దేవదేవి, అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మజ్జిగ,రొట్టెలు అందజేత





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 7:-** ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో సురాబత్తుల సత్యనారాయణ(చిన్న) కుమార్తె రాజీ నిహాన్సీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మజ్జిగ,రొట్టెలు గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకులు బోదిరెడ్డి గోపి హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు బుగతా శ్రీను,సామంతుల గోపి,అనంతరపు రాజు మీడియాతో మాట్లాడుతూ చిన్న కుమార్తె రాజి నిహాన్సీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు,మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్,సురాబత్తుల పెద్ద,కిలారి రామచంద్రరావు,కర్రోతు గాంధీ,కొనాల వెంకట రమణ,నిమ్మల వంశీ, సామంతుల రాంబాబు,వేల్చూరి సతీష్,దుద్దుపూడీ ఏసు,ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాదిలో ఆగని అవినీతి

**తుగ్గలి మే 07 (వజ్ర భారతి న్యూస్):** మండలంలోని ఉపాధి పనులలో అవినీతి ఆగడం లేదు.ఉదాహరణకు టెక్నికల్ అసిస్టెంట్ శాంత రాజు పంచాయితీలో పనులు నిర్వహించకుండా ఫెస్ యాప్ ద్వారా ఫొటోలు దిగడం రావడం తప్ప అక్కడ పనులు జరుతుండడం లేదని ప్రజలు తెలిపారు.ఇదే విషయమై టెక్నికల్ అసిస్టెంట్ ను వివరణ అడుగగా మీతో మరి మాట్లాడుతామని వెళ్లిపోవడం జరిగింది.తమ పంచాయితీలలో పనులు ఏ విదంగా జరుగుతిన్నాయని తనికీ చేయవలసిన టెక్నికల్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వల్ల నే కేంద్ర నిధులు దారి మల్లుతున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా తన పంచాయితీలలో ఉపాధి పనులు ఏ విదంగా జరుగుతున్నాయో వెళ్లి తనికీ చేసి అవినీతిని ఆపాలని లేకపోతే ఈ విషయమై కేంద్ర బృందానికి తెలుపవలసి వస్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ సీనియర్ నేత కొండపల్లి అప్పారావును పరామర్శించిన ముద్రగడ



**శంకవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే:- 7 :** ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నవరం గ్రామంలో పర్యటిం చారు ఇటువలె గుండె శాస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ సీనియర్ నాయకుడు కొండపల్లి అప్పారావును ఆయన పరామర్శించారు అప్పారావు ఆరోగ్యం పరిస్థితులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా బాధితుడికి మరియు వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అదే గ్రామంలోకి చెందిన వెలిశెట్టి దుర్గ తల్లిదండ్రులు ఇటివలే రోడ్డు ప్రమాదానికి గురై స్వల్ప గాయాలు పాలైనారు ఈ విషయం తెలుసుకున్న వెంటనే వారి నివాసానికి వెళ్లి గిరిబాబు క్షతగాత్రులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వారికి ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు ఈ పర్యటనలో మండల కన్వీనర్ నరాల శ్రీను ఎంపీటీసీ దడాల సతీష్ వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి వెంకన్నబాబు టౌన్ ప్రెసిడెంట్ ఆసిన శ్రీను అల్లాడ సూరిబాబు తాటిపాక కృష్ణ బలువు బాబి సహా పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## తిరుమల గోశాలలకు జగ్గంపేట నుంచి 160 లారీల ఎండు గడ్డి తరలింపు

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మే, 07:-** జగ్గంపేట నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలకు 160 లారీల ఎండు గడ్డిని శుక్రవారం తరలించనున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం వద్ద నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద సరస్వతి స్వామి ముఖ్య అతిథిగా హాజరై గోపూజ నిర్వహించి, జెండా ఊపి లారీలను తిరుమలకు ప్రారంభించనున్నారు. గోసేవను గొప్ప సేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల భక్తులు, హిందూ ధర్మ పరిరక్షణ కార్యకర్తలు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తిరుగుడు మెట్ట పోర్ విజిట్స్ ప్రోగ్రామ్ లో ఐదు వినతులు



**తాళ్లపూడి వజ్ర భారతి మే 7:** వన్ మంత్, వన్ విలేజీ, ఫోర్ విజిట్స్ అనే కార్యక్రమం అమలులో భాగంగా తాళ్లపూడి మండలం లోని తిరుగుడు మెట్ట గ్రామములో తహసీల్దార్ లక్ష్మీ లావణ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు వారి భూమి కి సంభందించిన వత్యాసములు గూర్చి దరఖాస్తు లు చేసారు. ఈ గ్రామసభ కు మండల సర్వేయర్ సత్య నారాయణ, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు, గ్రామ రైతులు, హాజరయ్యారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**61 మందికి రూ. 37.05 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పోడూరు/ఆచంట, వజ్రభారతి, మే 7:** ఆచంట నియోజకవర్గంలోని పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మరోసారి ఊరట లభించింది. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 61 మంది బాధితులకు మొత్తం రూ. 37,05,680/- నగదు విలువగల చెక్కులను మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొమ్ముచిక్కాల కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల మరియు గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ కోదండరాం కు మెమొరండం

## ఔట్సోర్సింగ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయక్

**సంగారెడ్డి, వజ్ర భారతి ,మే 7.(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లాలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్సీ కోదండరాం ని సంగారెడ్డి జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ నాయకులు కలిసి రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం ద్వారా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయించి కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత తో పాటు పలు ఉద్యోగ హక్కులను కల్పించాలని సంగారెడ్డి జిల్లా ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ నేతృత్వంలో మెమోరండం సమర్పించడం జరిగింది,కోదండరాం దృష్టికి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ స్థాయి హక్కులు కల్పించే వరకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయక్, ఉపాధ్యక్షులు శివ శంకర్, మీడియా కన్వీనర్ కరీం, అలాగే జిల్లా జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గుమ్మడిదల లో 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే: గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల, వజ్రభారతి, మే 07. (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మదల మున్సిపాలిటీ, మండల పరిధిలోని వివిధ వార్డులు, గ్రామాల పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 26 లక్షల రూపాయల విలువైన చెక్కులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురువారం ఉదయం గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు చూడాలన్న లక్ష్యంతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఈ పథకాన్ని ప్రవేశ పట్టడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

## మాదారం గ్రామంలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు భూమి పూజ

### మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్

**గడ్డపోతారం, మే 07 వజ్రభారతి. (గణేష్):** మాదారం గ్రామంలో హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఘనంగా భూమి పూజ గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారం కానుంది. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరింత ప్రకాశవంతంగా మారేందుకు హైమాస్ లైట్ల ఏర్పాటు పనులకు నేడు ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి మరో ముఖ్యమైన అడుగుగా నిలిచింది. గ్రామంలో రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ హైమాస్ లైట్ల ఏర్పాటు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. లైట్ల ఏర్పాటుతో గ్రామంలో రాత్రిపూట భద్రత మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మల్లేష్, నవీన్, స్వాతి గణేష్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గణేష్, భగవాన్ సింగ్, రాజు గౌడ్, సుధాకర్ గౌడ్, అశోక్ శ్రీనివాస్, అరెంధర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. మాదారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. హైమాస్ లైట్ల ఏర్పాటుతో మాదారం గ్రామం మరింత ఆధునిక వసతులతో ముందుకు సాగనుందగా, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామంలో కొత్త వెలుగులను నింపనుంది.





## నాగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నర్సాపూర్, వజ్రభారతి, మే 07. (బి. మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం నాగారం గ్రామంలో పీఏసీఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చర్ ఈవో ప్రారంభించారు. వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది,వడ్ల కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.సర్పంచ్ వారాల వీరేశ్ యాదవ్ రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమనిఅన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అగ్రికల్చర్ ఈవో రైతులతో మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రానికి నాణ్యతతో వడ్ల ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం అల్లూరి

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా వెంకటేశ్వరరావు**



**నిడదవోలు, మే 7, వజ్రభారతి. (గురునాథరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్):** అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు రంగా వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభరతమాత దాస్య శృంఖాలాల నుంచి చేదించడానికై, గిరిజనులను చైతన్యపరిచి అప్పటి తెల్ల దొరలప్రభుత్వం లో గిరిజనుల బానిస సంకెళ్లవిముక్తికై గెరిల్లా పోరాటం ద్వారా బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించి, దేశ స్వాతంత్ర్యం కోసం బలిదానమైన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటపటిమని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నీలం రామారావు, నిడదవోలు పట్టణ బిజెపి ఇన్చార్జి దేవన వెంకట పాపారావు, బలిజేపల్లి సూర్యనారాయణ, నరసింహారాజు, మహిళా మోర్చ నాయకురాలు హిమబిందు, జి. మూర్తి, దొడ్డి రామారావు, వేదుల జనార్ధన రావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల, వజ్రభారతి, మే 07. (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులకు పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనకు హాజరు కావడం జరిగింది,గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సరదాగా ఈతకు వెళ్లి నీటిలో మునిగి ముగ్గురు మృతి





**నర్సాపూర్, వజ్రభారతి, మే 7. (బి.మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు నాచవారం చెక్ డాంలో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్ళగా నర్సాపూర్ పట్టణానికి చెందిన ముగ్గురు స్నేహితులు మృతి చెందిన సంఘటన పట్టణంలోని తీవ్ర విషాదాన్ని నింపింది. నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రశాంత్ యాదవ్. వికాస్. ఆనంద్ రెడ్డి తూప్రాన్ లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం స్నానం చేయడానికి వెళ్లిన వారికి ఈత రాకపోవడంతో ఊపిరాడక ముగ్గురు మృతి చెందారు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి ఫోన్ లకు ఫోన్లు చేసిన తీయకపోవడంతో సంఘటన స్థలానికి చేరడంతో విషయం బయటపడింది. ముగ్గురు కూడా నర్సాపూర్ పట్టణానికి చెందినవారు. ఇందులో వికాస్ కు వివాహం జరిగింది. ప్రశాంతి యాదవ్. ఆనందులకు వివాహం జరగలేదు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తూప్రాన్ పోలీసులు తెలిపారు. ముగ్గురు యువకుల మృతదేహాలతో నర్సాపూర్ పట్టణంలో విషాదయాలు అలుముకున్నాయి.



# శిశు గృహ జువైనల్ జస్టిస్ బోర్డ్ సఖి కేంద్రాల ఆకస్మిక తనిఖీలు :న్యాయమూర్తి బి.సౌజన్య

### జిల్లా కార్యదర్శి న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి

**సంగారెడ్డి, వజ్రభారతి, మే 07. (డా.ఏర్పుల శ్రీనివాస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సంగారెడ్డిలో ఉన్న శిశు గృహ,జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి.సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది.తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణను తోడ్పడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. సఖి కేంద్రాన్ని సందర్శించే బాధితుల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డ్ నందు బాలల హక్కుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు. ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య తో పాటు సఖి, శిశు గృహ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలకమండలి నిర్ణయాలు..

**ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి ఆమోదం**

**ఖమ్మంలో 20 ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఆమోదం**

**టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా ప్రముఖ గాయని శోభరాజు నియామకం**

**ఉద్యోగుల ఆరోగ్య బీమా రీయింబర్స్‌మెంట్ పరిమితి రూ. 5 లక్షలకు పెంపు**



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణలోని ఖమ్మంలో 20 ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జులై 15 వరకు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.భక్తుల సౌకర్యాల మెరుగుదలకు పెద్దపీట వేస్తూ తిరుమలలోని వరాహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధికి రూ.3.61 కోట్లు, అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం శాశ్వత షెడ్ల నిర్మాణానికి రూ.4.25 కోట్లు కేటాయించారు. సర్వదర్శనం క్యూలైన్లలో అదనపు టాయిలెట్ల నిర్మాణం కోసం రూ.4.55 కోట్లకు ఆమోదం తెలిపారు.ప్రముఖ గాయని, పద్మశ్రీ డాక్టర్ శోభరాజును టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమిస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా దర్శనం, లడ్డూ ప్రసాదం అందించాలని నిర్ణయించారు.ఇతర ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం అందించే ఆర్థిక సహాయాన్ని రూ.5,000 నుంచి రూ. 10,000కు పెంచారు. వీటితో పాటు సత్యసాయి జిల్లా లేపాక్షిలో కల్యాణ మండపం, అమరావతి వెంకటపాలెంలో ఆలయ అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు చేశారు.

# నిడదవోలు ను ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం... మంత్రి కందుల దుర్గేష్

## పట్టణంలోని పురాతన ఆలయానికి 50 లక్షల నిధులు మంజూరు

**నిడదవోలు, మే 7, వజ్ర భారతి (గురునాథరెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్):** నిడదవోలు పట్టణంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పురాతన, గోలింగేశ్వర స్వామి దేవాలయానికి వైభవం సంతరించుకోనుంది. రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో ఈ ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం కూటమి ప్రభుత్వం రూ. 50 లక్షల నిధులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిడదవోలు నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక నగరిగా తీర్చిదిద్దే లక్ష్యంతో కందుల దుర్గేష్.. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పలుమార్లు చర్చలు జరిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన దేవాదాయ శాఖ ఆలయ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి పనులకు భారీగా నిధులను కేటాయించింది. ఈ నిధుల మంజూరుపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు నిడదవోలు అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లకు మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా



కృతజ్ఞతలు తెలియజేస్తూ. నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని గోలింగేశ్వర స్వామి ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు రాష్ట్రంలో ధర్మ పరిరక్షణకు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలి అని కోరారు. మంత్రి కృషితో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆలయ అభివృద్ధి పనులకు మోక్షం లభించడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన ఆలయ కార్యవర్గ సభ్యులు మరియు పట్టణ ప్రజలు

# తెలంగాణ ఉద్యమ వీరులకు ఘన సన్మానం

## సంగారెడ్డిలో టీజేఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం.. మలిదశ ఉద్యమ నాయకులు వీర్నాల సత్యనారాయణకిఘన సన్మానం

**సంగారెడ్డి, మే 07, వజ్ర భారతి,** సంగారెడ్డిలో టీజేఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమంసంగారెడ్డి పట్టణంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ తెలంగాణ ఉద్యమ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం ఆధ్వర్యంలో తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ నాయకుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ టీజేఎస్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి పాల్గొని ఉద్యమకారులకు అభినందనలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన తొలి దశ మలిదశ ఉద్యమ నాయకులు అన్వర్ పటేల్, వీర్నాల సత్యనారాయణ, ఉప్పరి రవీందర్, గంపల ఆంజనేయులు, వెలిమెల శరఫుద్దీన్ తదితరులను కోదండరాం చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.అలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు తెలంగాణ వాదులు, ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టిన నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాలు, పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ నాయకులు భావోద్వేగంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర చిరస్మరణీయమని, వారి సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఘనంగా సాగగా, ఉద్యమకారుల సన్మానం అందరినీ ఆకట్టుకుంది.

# ప్రమాదాల నివారణకు మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించాలి

**విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, వజ్రభారతి, మే 07.(డా.ఏర్పుల శ్రీనివాస్):** జిల్లాలో పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు తదితర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి తదితరులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ, జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు, పరిశ్రమలలో ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించిన సమయంలో



అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత అత్యంత అవసరమని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు.విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆ సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్‌ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల ప్రాంతాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మున్సిపల్ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# ముస్లిం జైలర్, హిందూ ఖైదీ... ఓ జైలు ప్రేమ కథ!

**మధ్యప్రదేశ్ జైల్లో అసిస్టెంట్ జైలర్, ఖైదీ మధ్య ప్రేమ**

**హిందూ సంప్రదాయాల ప్రకారం వైభవంగా పెళ్లి**

**వధువు కుటుంబం వ్యతిరేకించడంతో హిందూ సంఘాల కన్యాదానం**

**హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించిన వరుడు**

మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఓ అసాధారణ ప్రేమకథ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. సత్నా సెంట్రల్ జైలులో అసిస్టెంట్ జైలర్‌గా పనిచేస్తున్న ఓ ముస్లిం మహిళ, గతంలో ఓ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించిన హిందూ వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే.. రేవాకు చెందిన ఫిరోజా, సత్నా సెంట్రల్ జైలులో అసిస్టెంట్ జైలర్‌గా పనిచేస్తున్నారు. వారెంట్ సంబంధిత విధుల్లో ఆమె ఉండేవారు. అదే జైలులో ధర్మేంద్ర సింగ్ చాండ్లా అనే వ్యక్తి ఓ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవించాడు. జైలులో మంచి ప్రవర్తనతో ఉంటూ, అధికారులకు పరిపాలనా పనుల్లో సహాయం చేసేవాడు. ఈ క్రమంలో ఫిరోజా, ధర్మేంద్ర మధ్య పరిచయం ఏర్పడి, అది స్నేహంగా మారి చివరికి ప్రేమకు దారితీసింది.ఈ వివాహానికి ఫిరోజా కుటుంబం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినప్పటికీ, మే 5న లవకుశ్‌నగర్‌లో వారి వివాహం జరిగింది. పెళ్లికి ఫిరోజా కుటుంబ సభ్యులు ఎవరూ హాజరుకాలేదు. వారి స్థానంలో బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు ముందుకు వచ్చి కన్యాదానం చేయడం విశేషం. వేద మంత్రాల నడుమ, ఏడడుగులతో హిందూ సంప్రదాయాల ప్రకారం ఈ వివాహం జరిగింది.వరుడు ధర్మేంద్ర సింగ్ 2007లో చాండ్లా నగర్ పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణ దత్ దీక్షిత్ హత్య కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు శిక్ష అనుభవించాడు. సుమారు 14 ఏళ్ల జైలు జీవితం తర్వాత, మంచి ప్రవర్తన కారణంగా నాలుగేళ్ల క్రితం విడుదలయ్యాడు.

# గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

**కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి**

**కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్**

**ప్రజాస్వామ్యంపై దాడి అన్న హరీశ్ రావు**



కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాడ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం

**ఎండోమెంట్ మంత్రిగా ఇలానేనా వ్యాఖ్యానించేది**

**మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

హైదరాబాద్: జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం హైదరాబాద్ లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమిషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమిషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

## పొన్నంకు మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు

న్యూఢిల్లీ:తెలంగాణ రవాణా శాఖ పనితీరును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్రమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి పొన్న ప్రభాకర్‌ని ప్రశంసిస్తూ నితిన్ గడ్గరీ గురువారం లేఖ రాశారు. చెక్‌పోస్టుల రద్దు నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. వాహన్ సమీకరణపై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ప్రశంసించారు. రోడ్డు భద్రత చర్యల్లో తెలంగాణ ముందంజలో ఉందని కొనియాడారు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణపై ప్రశంసలు కురిపించారు. ప్రజా అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

**ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ**

అమరావతి:తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

## ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?

**లోకేశ్ ఆసక్తికర పోస్ట్**

అమరావతి: సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బు÷-లలెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ. 2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

## పక్కా ప్లాన్ తో నాపై హత్యాయత్నం చేశారు: కౌశిక్ రెడ్డి

- **కరీంనగర్ లో కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసిన బీజేపీ శ్రేణులు**
- **కర్రలు, కత్తులు, పెట్రో బాంబులతో దాడి చేశారన్న కౌశిక్**

తనను చంపే అవకాశం ఉందని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మండిపాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. ఈ దాడి అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... తనను పక్కా ప్లాన్ తో హత్య చేసేందుకు యత్నించారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇద్దరూ కుమ్మక్కయ్యారని కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. తనపై జరిగిన దాడి వెనుక వీరిద్దరి వ్యూహం ఉందని, ఈ ఘటనతో వారిద్దరూ ఒక్కటేనని తేలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తనపై ముందే రెక్కీ నిర్వహించారని, చంపే అవకాశం ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు కర్రలు, కత్తులు, పెట్రో బాంబులతో తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఒక శాసనసభ్యుడికే రక్షణ లేని పరిస్థితి కరీంనగర్‌లో ఉంటే, సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. పట్టణంలో గన్ కల్చర్‌ను ప్రోత్సహించడం సరికాదని, దొంగతనాలను ప్రశ్నించినందుకే తనను టార్గెట్ చేశారని పేర్కొన్నారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పడమే తాను చేసిన తప్పా? అని ఆయన ప్రశ్నించారు. తాను రెచ్చగొట్టానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు.

## కొల్లు రవీంద్ర చెత్త రాజకీయాలు చేస్తున్నారు: పేర్ని నాని

**హౌసింగ్ కాలనీలకు సంబంధించిన స్టీల్ తరలింపు వ్యవహారంపై మాటల యుద్ధం**

**తప్పు చేసిన వారిని జైలుకు పంపుతామన్న పేర్ని నాని**

**వ్యక్తిగత విమర్శలు సరికాదని కొల్లు రవీంద్రకు హితవు**



మచిలీపట్నం రాజకీయాల్లో మాజీ మంత్రి పేర్ని నాని, ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్ర మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. జగనన్న హౌసింగ్ కాలనీలకు సంబంధించిన స్టీల్ తరలింపు వ్యవహారం ఇప్పుడు అధికారుల మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. పేర్ని నాని గతంలోనే హౌసింగ్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం హౌసింగ్ కాలనీల కోసం కేటాయించిన స్టీల్‌ను అధికారులు వెనక్కి తీసుకెళ్లడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులను జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, తాను అధికారులను బెదిరించలేదని, కేవలం తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని మాత్రమే చెబుతున్నానని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారులకు భవిష్యత్తులో జవాబుదారీతనం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు .మరోవైపు, మచిలీపట్నంలోని నోబుల్ కాలేజీ సత్రం ఆక్రమణపై మంత్రి కొల్లు రవీంద్ర చేసిన ఆరోపణలను పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. సత్రాన్ని తాను ఆక్రమించానన్నది పచ్చి అబద్ధమని, ఆ కాలేజీకి అద్దె ఎవరు చెల్లిస్తున్నారో తెలుసుకోవాలని ఆయన సూచించారు. కొల్లు రవీంద్ర ఇష్టానుసారం మాట్లాడుతూ 'చెత్త రాజకీయాలు' చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. మచిలీపట్నం అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత విమర్శలపై దృష్టి పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు.

## ఉపరితల ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

**కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు**

**ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ**

**ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం**

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడే అవకాశం ఉంది.తెలంగాణ విషయానికి వస్తే... జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

## పవన్ కల్యాణ్ చొరవ..

**వర్తనపల్లి శివాలయానికి టీటీడీ రూ. 55 లక్షలు మంజూరు!**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో శివాలయ పునర్నిర్మాణం**


**వర్తనపల్లి ఆలయానికి రూ. 55 లక్షలు మంజూరు చేసిన టీటీడీ**

**పాడేరు పర్యటనలో గ్రామస్థులకు హామీ ఇచ్చిన పవన్ కల్యాణ్**

**ఆలయంతో పాటు కొత్త విగ్రహాలు, ధ్వజస్తంభం ఏర్పాటుకు ప్రణాళిక**



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో శిథిలావస్థకు చేరిన శివాలయానికి మహర్దశ పట్టనుంది. పాడేరు నియోజకవర్గంలోని వర్తనపల్లి గ్రామ శివాలయం పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ. 55 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వివరాల్లోకి వెళ్తే, గత మార్చి 14న పవన్ కల్యాణ్ పాడేరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్తనపల్లి గ్రామస్థుల కోరిక మేరకు, సుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన శివాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని గ్రామస్థులు కోరగా, టీటీడీ సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు.పర్యటన ముగిసిన వెంటనే పవన్ కల్యాణ్ ఈ విషయంపై టీటీడీకి లేఖ రాశారు. ఆయన విజ్ఞప్తి మేరకు టీటీడీ సాంకేతిక బృందం గ్రామంలో పర్యటించి అంచనాలు రూపొందించింది. ఈ నిధులతో శివాలయ పునర్నిర్మాణంతో పాటు సింహవాహనంతో కూడిన అమ్మవారి విగ్రహం, మూషిక వాహనంతో గణపతి, నెమలి వాహనంతో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ధ్వజస్తంభం, భక్తులకు బెంచీలు, బోర్ వెల్ తో కూడిన తాగునీటి సౌకర్యం, మైక్ సిస్టమ్ వంటివి కూడా కల్పించనున్నారు.



## శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్‌లో కాన్వాయ్

**ట్రాఫిక్ పూర్తిగా నిలిపివేయకుండా ఒకే లైన్‌లో వాహనాలను కదలడానికి అనుమతి**

తన కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందిపెట్టవద్దని రేవంత్ రెడ్డి ఇటీవల ఆదేశాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించింది. ఆయన కాన్వాయ్ కోసం ఎక్కడా ట్రాఫిక్‌ను నిలిపివేయలేదు. తన కాన్వాయ్ కోసం సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దని, వాహనాలను ఆపవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీకి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లో ప్రయాణించింది. విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్‌లోనే వెళ్లడం గమనార్హం. ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులు ఒక లైన్‌లో వాహనాలను అనుమతించాలని ముఖ్యమంత్రి సూచించిన నేపథ్యంలో, పోలీసు అధికారులు ఈరోజు దానిని పాటించారు. ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా పోలీసులు వాహనాలను ఒకే లైన్‌లో కదలడానికి అనుమతించారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU